ప్రజాశక్తి
బుధవారం 23 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పౌరసేవలపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ : సచివాలయాల ద్వారా పౌర సేవలను నిర్దేశించిన సమయంలోపు ప్రజలకు అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. జాబ్ చార్ట్ విధులను క్రమం తప్పకుండా పాటించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించాల్సిన సేవలపట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించిన ఈకేవైసీ విధానాన్ని అన్ని సచివాలయాలలో పూర్తిచేసి, తల్లికి వందనం పథకం అర్హులను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు. రెవెన్యూ కార్యదర్శి, అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకొని పన్ను వసూలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. అడిషనల్ కమిషనర్ నందన్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రూరల్ తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు ఉన్నారు.

పరిశ్రమల పేరుతో మోసం చేయొద్దు

భూముల ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేరు -రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్, ఉలవపాడు

పరిశ్రమల పేరుతో రైతులు, ప్రజలను మోసం చేయొద్దని, ఎవరూ తమ భూములు, ఇళ్లు ఇవ్వడానికి సిద్ధంగా లేరని రైతు సంఘం నాయకులు తెలిపారు. బలవంతపు భూసేకరణను నిరసిస్తూ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో, గుడ్లూరు మండలం, రావూరులో, చేవూరు, ఉలవపాడు మండలం, కరేడులో ప్రాంతాల్లో మంగళవారం ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి,కె. ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా రావూరు రామాలయం గుడి దగ్గర సభ జరిగింది. ఈ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ దోపిడీ జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే రావూరు లో కూడా భూదోపిడీ జరుగుతుందని పేర్కొన్నారు. కాకులను కొట్టి పెద్దలకు వేసే విధంగా, రైతుల భూములు కారు చౌకగా బలవంతంగా తీసుకొని, కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి తాము సహించమని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. రావూరు గ్రామంలో ప్రజలు ఏకగ్రీవంగా మా భూములు ఇవ్వమని అంటుంటే, ప్రభుత్వం వీటి పై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. పెద్ద ఎత్తున రైతాంగ పోరాటాలు, కరేడులో జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన రీతిలోనే జరుగుతాయని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రావూరు గ్రామంలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపేయాలని, ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు మీడియాతో మాట్లాడుతూ కరేడులో రావూరు, చేవూరులలో రైతులందరూ ఏకపక్షంగా మా పొలాలను మేము ఇవ్వమని చెప్పిందన్నారు. అక్కడ ఊరు మొత్తం ఏకంగా ఒక్క మనిషి కూడా తేడా లేకుండా మా పొలాలను మేము ఇవ్వం అని చెబుతున్నారన్నారు.మా గ్రామం నుండి తాము తరలిపోవడానికి సిద్ధంగా లేమన్నారు. ప్రభుత్వం తక్షణమే భూ సేకరణ రద్దు చేయాలని కోరుతున్నారు. ప్రజలంతా ఈ ప్రభుత్వ భూ సేకరణ వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. న్యాయపరంగా హైకోర్టును ఆశ్రయించారు. రావూరు రైతులకు ప్రభుత్వం స్టేటస్ కొ ఇచ్చిందన్నారు. న్యాయ పోరాటంతో పాటు, ప్రజా పోరాటానికి కూడా రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలను భూమి నుండి వెళ్లగొట్టడానికి మీ రాజకీయ ప్రయోజనాల కోసం ... అన్నారు. 19 రకాల పంటలు పండే భూములు, వేలాది ప్రజలకు జీవనోపాధిగా ఉన్న గ్రామాన్ని ఖాళీ చేయించాలనే ప్రయత్నాన్ని మీరు మానుకోండి. వ్యవసాయ భూములు కాని మరే ప్రాంతం ఏమైనా ఉంటే అలాంటి భూమిని ఎంచుకోండన్నారు. వ్యవసాయ భూములు కానివి ఏమైనా మరో ప్రాంతంలో ఉంటే ఆభూములను ఎంచుకోండి, తీసుకోండి. ఇండోసోల్ గాని, బిపిసిఎల్ కి ఇచ్చుకోండన్నారు. మాకు అభ్యంతరం లేదన్నారు. కానీ వ్యవసాయ భూములను తీసుకోవద్దన్నారు. వ్యవసాయాన్ని ధ్వంసం చేయొద్దు, రైతు కుటుంబాలను బలి తీసుకోవద్దు. ఇది ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హెచ్చరిక చేస్తుందన్నారు. కరేడు ప్రజలు చేస్తున్న పోరాటంలో అపూర్వమైన ఐక్యత ఉందన్నారు. ఐక్యతను చెడగొట్టొద్దు. ఏదైనా మీరు చేయగలిగితే సహాయం చేయండి. రైతులు,కూలీలు, ఇతర ప్రజలు భూమి కోసం, భవిష్యత్తు కోసం, ఉపాధి కోసం చేస్తున్న పోరాటానికి సాగిస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నుండి సంపూర్ణంగా బలపరుస్తున్నాం. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 50వేల ఎకరాలు పరిశ్రమ కోసం తీసుకున్నారని, పదివేల లోనే పరిశ్రమలు పెట్టారని, మిగతా 40వేల ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టారన్నారు. కార్పొరేట్లు, బ్యాంకుల్లో తాకట్టుపెట్టి, బ్యాంకులను దివాలా తీయించారన్నారు. రాష్ట్రంలో భూసేకరణ జరిగిన ప్రాంతాల్ని పరిశీలన చేస్తే ఎక్కడ కూడా పరిశ్రమలు లేవన్నారు. ఎవరికి ఉద్యోగాలు రాలేదన్నారు. రైతుల భూములు తీసుకొని, కూలీలను మార్చి, తీసుకున్న గ్రామాలను శ్మశానాలుగా మార్చడమే తప్ప అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, తాళ్లూరి మాల్యాద్రి, ఉలవపాడు కార్యదర్శి జివిబి కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో చేవూరు గ్రామ రైతులు, గ్రామ సర్పంచి గొల్లపోలు సుబ్బరామయ్య, బిట్రగుంట ప్రసాద్, బాలి బోయిన వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ మిరియం కామయ్య, నీటి సంఘం ప్రెసిడెంట్ సుబ్బారావు, బండారు రామారావు, మిరియం జయరామయ్య, గొల్ల పోలు చిన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి

చిన్నారుల పోషణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించి వారి పోషణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఐసిడిఎస్ అధికారులను కలెక్టర్ ఆనంద్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్, చిన్నారుల బంగారు భవితకు తీసుకోవాల్సిన చర్యలపై ఐసిడిఎస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఐసిడిఎస్ సిడిపిఒలు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్ సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎస్ఈ వి.విజయన్ సూచనలు చేశారు. మంగళవారం ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయంలో డివిజన్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ అధ్యక్షత వహించగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ బొబ్బిలి సురేఖ, ఆశాలత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారానికి కృషి

మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి-కోవూరు

ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టమని మంత్రి టిజి భరత్ చెప్పారు.కోవూరు నియోజకవర్గం లోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తో కలిసి మంత్రి టిజి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కోవూరు గ్రామ సమీపంలోని పీటర్ కాలువ బ్రిడ్జి పునః నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డి పాలెం బ్రాంచ్ రోడ్డు పునః నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టమని చెప్పారు. రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను పూర్తిగా చెల్లించేందుకు చర్యలు వేగవంతం చేశామన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కూడా ఈ సమస్యపై దఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని, అసెంబ్లీలో కూడా పదేపదే ప్రస్తావించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారం సమస్యను త్వరగా పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. టిడిపి మండల అధ్యక్షులు కోళ్ల రెడ్డి సుధాకర్ రెడ్డి , పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపిటిసి యద్దల్లపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, యూనిట్ సభ్యులు జీవి నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి, ఎంఎల్ఎను సత్కరిస్తున్న నాయకులు

కమ్యూనిస్టు యోధుడు విఎస్.అచ్యుతానందన్

సిపిఎం శ్రేణులు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత, ప్రజా నేత, కమ్యూనిస్టు యోధుడు విఎస్ అచ్యుతానందన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు.మంగళవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో కేరళ మాజీ సిఎం వి.ఆర్ అచ్యుతానందన్ స్మృతి చెందిన సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మూలం రమేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి, మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కేరళ రాష్ట్ర అభివృద్ధి పథకంలో నడిచేందుకు కృషిచేశారన్నారు. విఎస్ అచ్యుతానందన్ ఆశయ సాధనకు అందరూకృషి చేయాలన్నారు. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, మూలి వెంగయ్య, ఎం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు తిరకాల దయాకర్, జి నాగేశ్వరరావు, టీవీవి ప్రసాద్, డి అన్నపూర్ణమ్మ, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పి శ్రీరాములు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారథ్యంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వం పేదల పట్ల అవగాహనతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి , గ్రామ పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత కార్యదర్శి వర్ల జోసఫ్ కిషోర్ , గొడపేరు నరసింహరావు , వర్ల యాకోబు , వర్ల ఇస్సాకు , కందుకూరి శ్రీనివాసులు ఉన్నారు.

నేడు ప్రజా వేదిక

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు రెవెన్యూ కార్యాలయం ఆవరణలో రైతులు సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక ఏర్పాటు చేశామని బుధవారం జరిగే ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ హాజరవుతారని తహశీల్దార్ విజయభాస్కర్ మంగళవారం తెలిపారు ప్రజలు ప్రజా వేదిక లో పాల్గొని సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తేవాలని సూచించారు.

శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు :నిన్న ప్రకటించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ 4వ సెమిస్టర్ ఫలితాలలో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బిసిఎ లో.. చింతపల్లి నీరజ (89శాతం),పి అనిత (88శాతం),కె అఖిల్ (87శాతం), బికాం కంప్యూటర్ లో..జడ శ్రావణి (83శాతం), మేరీ (81శాతం), నిఖిత (81శాతం) బిఎస్సి కంప్యూటర్ లో శ్రీయుత (92శాతం), నరేష్ (90శాతం), మైత్రి(85శాతం) సాధించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,అందుకు కృషి చేసి ఉపాధ్యాయులను బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ,కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, డి॰.శ్రీనివాసులు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ గాయత్రి విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నాలుగవ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో శ్రీ గాయత్రి శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారనావు తెలిపారు. బిసిఎ(సిఎస్‌సి) విభాగంలో గుర్రపుసాల దీపిక 95శాతం తో కాలేజీ ఫస్ట్ సాదించగా, బికాం కప్యూటర్స్‌లో గుత్తికొండ లక్ష్మీనరసింహ 89శాతం తో కాలేజీ ఫస్ట్,బిఎస్సీ మాథ్యస్ విభాగములో నేలపాటి అఖిల 88శాతం తో కాలేజీ ఫస్ట్ సాదించారని తెలిపారు. బిఎస్సీ బాటనీ విభాగంలో షేక్ మొహసిన్ 91శాతం తో కాలేజీ ఫస్ట్,బికాం విభాగములో పాలంకి అఖిల 78శాతం కాలేజీ ఫస్ట్.బిఎ విభాగములో చవలం రాజేష్ 81శతం పర్సంటేజ్ తో కాలేజీ మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులను రామకష్ణారావు , విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వి ఉషా చంద్రిక , శ్రీ గాయత్రి డీన్ పి. వెంకటేశ్వర్లు , ప్రిన్సిపాల్ పి గీతా శ్రీనివాసరావు తదితరులు అభినందొచారు.

పారిశుధ్య కార్మికుల ఆందోళన

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని 9వ డివిజన్‌లో పారిశుధ్య పనుల నిర్వహణ కాంట్రాక్టర్లుకు అప్పగించే విధంగా ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వెహికల్ షెడ్డు వద్ద చేరుకున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులుఅక్కడికి హుటాహుటిన చేరుకున్నారు. ప్రయివేట్ కాంట్రాక్టర్లకు పారిశుధ్య పనులు అప్పగించే టెండర్లను రద్దు చేస్తామంటూ హామీ ఇవ్వాలని పట్టుపడ్డారు. ఇంతలో కార్పోరేషన్ కమిషనర్ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చలు నిర్వహించారు. నాయకులు పారిశుద్ధ్య పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే టెండర్లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆందోళన సమాచారం తెలుసుకుని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు అక్కడికి చేరుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాతమ్మ, ఎస్కే రెహానా బేగం మాట్లాడుతూ న్యాయమైన సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి అంగన్‌వాడీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య, నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, సుధాకర్, దేశ మూర్తి, కామాక్షమ్మ, కొండమ్మ, సుజాతమ్మ, వజ్రమ్మ, రాంబాబు, భారతి ఉన్నారు.

మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రహనాబేగం

మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఎఐటియుసి,సిఐటియు నాయకులు పాల్గొన్నారు. కార్మికులు చేయబోతున్న న్యాయమైన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు కాకుమాను రమనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సందర్భాల్లో అనేక హామీ ఇచ్చిందని ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. అందుకని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేస్తున్న సమ్మెలో మేము కూడా భాగస్వాములు అవుతున్నామన్నారు. సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ గత సమ్మె కాలంలో ప్రభుత్వం అనేక ఒప్పందాలు రాతపూర్వకంగా చేసిందని ఇప్పటివరకు పరిష్కారం చేయలేదన్నారు. హామీలు అమలు అవ్వాలంటే పోరాటం తప్ప వేరే మార్గం లేదని గౌస్ తెలిపారు. ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు రమేష్, కత్తి విజయ్, సిఐటియు నాయకులు దార్ల శేషమ్మ ,వడ్డేముక్కుల రవణమ్మ ,ఎద్దు కొండమ్మ ,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కోడూరు బీచ్ రోడ్డుకు మోక్షం

భూమిపూజ చేసిన "బొమ్మి"

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లి గూడూరు మండలం, కోడూరు బీచ్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర బీచ్ రోడ్డు నిర్మా ణం కోసం భూమి పూజ చేశారు. పం చాయతీరాజ్ శాఖ ద్వారా ఈ రహదారిని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3 కోట్ల 85 లక్షలతో 2.7 కిలోమీటర్లు వెడల్పు, 5.5 మీటర్ల మార్గాన్ని నిర్మించనున్నారు. ఎంతోకాలంగా కోడూరు బీచ్ కు వచ్చే సందర్శకులు వాహనదారులు ఈ రోడ్డు మా ర్గం గుంతలమయం కావడంతో అనేక ఇబ్బందులు పడే వారు. గత పాలకుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బీచ్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది. దీంతో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూ రయ్యాయి. త్వరలో రాష్ట్ర మంత్రి ద్వారా ఈ రోడ్డు పనులు ప్రారంభశి లాఫలకం వేయ నున్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ రావు, టిడిపి నేతలు వీరబోయిన గంగాధర్, ఆవుల ము నిరత్నం, చింత సీతారామయ్య, మాజీ ఎంపీటీసీ బైన బోయిన శ్రీనివాసులు కొమారి శ్రీనివాసులు, పెమ్మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.



ఎర్రచందనం స్మగ్లింగ్‌లో సూత్రధారి ఎవరు?

జోరందుకున్న రాజకీయ చర్చ

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలంలోని కరేడులో ఎర్రచందనం స్మగ్లింగ్ మూలాల కేసులో సూత్రధారి ఎవరు అన్న అంశంపై రాజకీయ చర్చ సాగుతోంది. కరేడుకు చెందిన వినోద్ రెడ్డి అనే వ్యక్తి చెన్నయ్‌కి ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెం పోలీసులు గత గురువారం పట్టుకున్నారు. పోలీసులు సోమవారం కరేడులోని వివిధ ప్రాంతాల్లో ఎర్రచందనం దుంగల కోసం గాలించారు. ఈ కేసులో వినోద్ రెడ్డి కేవలం పాత్రధారేనని, సూత్రధారి వైసిపి నాయకుడు టిడిపి వర్గాలు ప్రచారం లంకించుకున్నాయి. ఉలవపాడు మండలంలో మంగళవారం ఈ అంశమే చర్చినీయాంశమైంది. .కరేడుకి చెందిన ఓ నేత మాజీ శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డికి బంధువు. మహీధర్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న కాలంలో దాదాపు 11వేల ఓటర్లు ఉన్న కరేడు గ్రామ పంచా యతిలో రాజకీ యాలను ఆనేత శాసించారు. గతంలో వినోద్ రెడ్డి ఆ నేత వద్ద పనిచేశాడు. అయితే వినోద్ రెడ్డి స్మగ్లింగ్ వ్యవహారంలో ఆ నేతకు సంబంధం ఉందని ఇప్పటివరకు పోలీసుల దర్యాప్తులో వెల్లడి కాలేదు. కాకపోతే ఇండో సోలార్ ప్రాజెక్టు కోసం కరేడు భూసేకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో ఆనేత కూడా కీలక భాగస్వామి. వాస్తవానికి గత శాసనసభ ఎన్నికల్లో ఆ నేత తెలుగుదేశం పార్టీకి పరోక్షంగా మద్దతు పలికారు. వైసిపి అధిష్టానం మానుగుంట మహీధర్ రెడ్డికి శాసన సభ్యత్వం అభ్యర్థిత్వం ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన ఆ నేత పార్టీకి దూరంగా జరిగాడు.టిడిపి అభ్యర్థిగా లోకసభకు పోటీ చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో సంబంధాలు పెట్టుకున్నారు. కరేడు గ్రామ పంచాయతీలోని తన అనుచరులను వేమిరెడ్డితో కలిపారు. కరేడు ప్రధాన గ్రామం తో పాటు ఆ గ్రామ పంచాయతీలోని అలాగాయపాలెం, కొత్త రెడ్డిపాలెం ,పాత రెడ్డిపాలెం తదితర జనావాసాలకు చెందిన ఆ నేత అనుచరులు బాహాటంగానే టిడిపి ఓటు చేశారు. అప్పట్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలవనేలేదు. అప్పటినుంచి వైసిపి కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో అధికార పార్టీ వర్గాలు సాగిస్తున్న రాజకీయ ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి వైసిపి వర్గీయులు ఇప్పుడు ఈ విషయాన్ని ప్రశ్నల రూపంలో ప్రచారం చేస్తున్నాయి. పోలీసులు స్మగ్లింగ్ కేసు మూలాల్లోకి వెళ్లి పరిశీలిస్తే తప్ప వినోద్ రెడ్డి వెనకాల ఎవరు ఉన్నారు? లేరన్న విషయం తేలే అవకాశం లేదు.

దుంగలు తరలిస్తున్న వాహనం

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాపూరు :ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాపూరు మండలం, వేపినాపి పిహెచ్‌సి ఆశా వర్కర్ల విస్తృత జనరల్ బాడీ సమావేశం యుటిఎఫ్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. అయినప్పటికీ ఆశా వర్కర్లు అతి తక్కువ వేతనాలతో కుటుంబం పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి గత ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 9 డిమాండ్లను ఇస్తామని చెప్పిందన్నారు. పని భద్రత కనీస వేతనం సెలవులు, మేటర్నిటి లీవులు, 62 సంవత్సరాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తానని చెప్పిందన్నారు. ఇప్పుడున్న టువంటి కూటమి ప్రభుత్వం మీ సమస్యలు పరిష్కరిస్తాం అని చెప్పి ఒకటిన్నర సంవత్సరం గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ డిమాండ్లను జీ.ఓ ల రూపంలో ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సిఐటియు నాయకులు టి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం నూతన కమిటీని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా వై.లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఎం అనిత, కార్యదర్శిగా డివి నారాయణమ్మ, సహాయ కార్యదర్శిగా కె.బుజ్జమ్మ, కోశాధికారిగా సిహెచ్ గౌరీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్ శైలజ, ఈ అంకమణి, వి.అమరావతి, ఆర్.రత్నమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

ఈ -చలానాలు, పెనాల్టీలు రద్దు చేయాలి

ఆటో కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :రవాణా, పోలీసు శాఖల అధికారులు చట్టాల పేరుతో ఆటో కార్మికులపై విధిస్తున్న ఈ చలానాలు.. అధిక పెనాల్టీలను రద్దు చేయాలి ఆటో కార్మిక సంఘం నగర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లా ఆటో కార్మిక సంఘం నగర తొమ్మిదవ మహాసభ అపోలో హాస్పిటల్ ఎదురుగానున్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి గారి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి.ప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సురేష్‌రాజలు హాజరై మాట్లాడారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ నేతలు ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆటోలకు సైతం టోల్ గేట్ల వద్ద నగదు వసూళ్ల చేయాలే ఆలోచనలో ఉందని, ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్యలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 21 భారత న్యాయ సంహిత 106/(1)(2) సెక్షన్లను రద్దు చేయాలన్నారు. సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు అత్తిమూరు శ్రీనివాసులు జి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటో కార్మికుల సంఘటితంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సిఐటియు ఎల్లవేళలా ఆటో కార్మికులకి అండగా నిలుస్తుందన్నారు.

మాట్లాడుతున్నసిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్

నగర నూతన కమిటీ ఎన్నిక

మహాసభల అనంతరం 31 మందితో నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఆర్. రవీంద్ర, స్వర్ణ బాబురావు ట్రెజరర్ గా సిహెచ్ నివాస్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. 11 మంది ఆఫీస్ బ్యారర్స్ , 20 మంది నగర కమిటీ సభ్యులతో నూతన కమిటీని ప్రకటించగా గౌరవాధ్యక్షులు జి.నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ ఆర్ శ్రీనివాసులు , మూలం ప్రసాద్, బి రాంబాబు ,పి సుధాకర్ , ఆటో జిల్లా కమిటీ సభ్యులు దయాసాగర్ పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రవీంద్ర, ఎస్ బాబురావు

ఎంఇఒ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి డి వెంకటసుబ్బయ్యఎఎంఒ సుధీర్ బాబు మంగళవారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. గుడ్లూరు మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన 14మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన కోసం వెంటనే నివేదిక తయారు చేసి జిల్లా విద్యా కార్యాలయానికి పంపాలని ఎంఇఒ గోవర్ధన్‌ని ఆదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ మల్లికార్జున శివకుమార్ పాల్గొన్నారు.

ఉలవపాడు :మండలంలోని విద్యాశాఖా ధికారి కార్యాలయాన్ని మంగళవారం నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ఎఎం ఓ సుధీర్ బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలం లోని కరేడు పంచాయతీ పరిధిలోని కేజీబీవీ స్కూళ్లను తనిఖీ నిర్వహించి. హాజరు పుస్తకాలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయా లేవా అని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వారి భోజన సదుపాయాలు ఆహార నాణ్యత పరిశీలించారు. పాఠశాలలో నిర్వహించే విద్యాంజలి, విద్యా శక్తి కార్యక్రమాల్లో అమలు చేస్తున్నారో లేదో వాటి పనితీరును ఆయన పరిశీలించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్‌ : అధికారంలోకి వచ్చేందుకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు ప్రజలకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేలా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి రీకాలింగ్‌ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరులోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రీకాలింగ్‌ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం తప్పక నేర్పిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్‌ సిహెచ్‌ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్‌ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్‌ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మున్సిపల్‌ విభాగ కన్వీనర్‌ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, పట్టణ ఉపాధ్యక్షుడు ఆండ్రా సుబ్బారెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, కల్పనారెడ్డి, రహీం, కలాం, చిల్లూరు వెంకటేశ్వర్లు, ఎం.జనార్దన్‌ రెడ్డి, బ్రహ్మనాయుడు, ఎం.శ్రీనివాసులు, జమ్రు, ఖాజారసూల్‌, అశోక్‌ రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, బాలచెన్నయ్య, కొండా చిన వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్‌, సుబ్బయ్య, చైతన్య, సురేంద్ర, తోడేటి మణి, కొండయ్య, గోవర్ధన్‌, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఫ్లోరోసిస్‌ బారిన పడకుండా ప్రతిఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఫ్లోరోసిస్‌ నివారణ అధికారిని డాక్టర్‌ దివ్య, గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్‌ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆర్లపడియ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫ్లోరోసిస్‌ అవగాహన కల్పించి స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అలాగే ఫ్లోరోసిస్‌ బాధపడే వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒశివకుమారి, హెచ్‌ఇ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్‌ చెన్నయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మినగల్లు గ్రామ పంచాయతీలోని లక్కరాజు పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ ఐజాక్‌ ప్రవీణ్‌ మంగళవారం పరిశీలిం చారు. పంటకాలువ పూడికతీత పనులను చేస్తున్న వేతనదారులతో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రోజు వేతనం రూ.307 పొందాలంటే తప్పనిసరిగా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. పంచాయతీ పరిధిలో ఎక్కువ పనులను అంచనాలు రూపొందించి ప్రతి వేతనదారుడు కుటుంబానికి 100 రోజులు పనికల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సాంకేతిక, క్షేత్ర సహాయకులను కోరారు. ఉపాధి హామీ పథకాన్ని పేదకుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు.

సచివాలయ సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని కోవూరుపల్లి సచివాలయానికి చెందిన మహిళా పోలీస్‌ కె.మౌనిక, అగ్రికల్చర్‌ అసిస్టెంట్‌ పి.సుధీర్‌, ఎఎన్‌ఎం డి.అనిత, సర్వేయర్‌ అసిస్టెంట్‌ కె సురేష్‌, ఐదు సంవత్సరాలు పని చేసి బదిలీ అయ్యారు. కోవూరుపల్లి టిడిపి సీనియర్‌ నాయకులు, 9వ క్లస్టర్‌ ఇన్‌ఛార్జి ఇందుపూరి రామ్మోహన్‌ రెడ్డి ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంలో బాధ్యతగా పనిచేసే మంచిపేరు తెచ్చుకున్న వారిని ఎవరూ మర్చిపోలేరని తమ గ్రామానికి సేవ చేసిన వారికి చిన్న సన్మానం చేశామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎస్‌.రాజగోపాల్‌ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది గొప్పగా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో డిజిటల్‌ అసిస్టెంట్‌ ఎం.శ్యాం సుధాకర్‌, ఇంజనీరింగ్‌ అసిస్టెంట్‌ టి.భారతి, పంచాయతీ సెక్రెటరీ బి.కృపమై, ఎఎన్‌ఎం అమల పాల్గొన్నారు.

దరఖాస్తులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : మండలంలోని ఆయా పాఠశాల హెచ్‌ఎంలు బేసిక్‌, మోడల్‌ ప్రైమరీ స్కూల్లో ఐదవ తరగతి చదువుతూ ఆరో తరగతికి వెళ్లే విద్యార్థుల వివరాలు దరఖాస్తులను శుక్రవారంలోగా ఎంఆర్‌సి కార్యాలయంలో అందజేయాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు మూడు జతల యూనిఫారంలో శుక్రవారం మినహా మిగిలిన రోజుల్లో తప్పనిసరిగా ధరించి పాఠశాలకు వచ్చేలా హెచ్‌ఎం చూడాలని సూచించారు.

సకాలంలో డిడిలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని 17 గ్రామ పంచాయతీలోని చౌక దుకాణం డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించి సహకరించాలని తహశీల్దార్‌ ఎల్‌.రామ్మోహన్‌ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే ప్రతినెలా 26వ తేదీ నుండి సరుకులు సరఫరా చేయాలని సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండలంలోని కార్డు కలిగిన ప్రతి లబ్దిదారులకు రేషన్‌ సరుకులు అందజేయాలన్నారు. ప్రతిఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులను రేషన్‌ కార్డుదారులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌ షాజియా, మండల డీలర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ ఎడిఎగా లక్ష్మీమాధవి

ప్రజాశక్తి - ఉదయగిరి : సబ్‌ డివిజన్‌ వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులుగా జి.లక్ష్మీమాధవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వనరుల కేంద్రంలో సహాయక వ్యవసాయ సంచాలకులుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారన్నారు. అనంతరం ఆమెను ... మండలాల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, సునీల్‌, కవిత, మదన్‌ కార్యాలయ సిబ్బంది కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై గ్రామాల వారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలో నెలకొన్న లోఓల్టేజీ సమస్యలను తీరుస్తున్నామని విద్యుత్‌ శాఖ అధికారి ఖదరాయ పేర్కొన్నారు. విశ్వనాథరావుపేట పంచాయతీలోని లోఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు మంగళవారం 160 కెవిఎ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్‌ ఇంజనీర్‌ ఖదరాయ మాట్లాడుతూ గత కొంతకాలంగా విశ్వనాథరావుపేట పంచాయతీలోని లోఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, మండల టిడిపి కన్వీనర్‌ మాలేపాటి నాగేశ్వరరావు, మండల టిడిపి కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్‌ తెలపడంతో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో విద్యుత్‌ ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ బిగించామని తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్‌ బ్రహ్మయ్య, రజ్వాన్‌, విద్యుత్‌ సిబ్బంది పాల్గొన్నారు.

ఆహారపొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : మీకోసం స్వస్థత సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌ కుమార్‌ రాయపాటి ఆధ్వర్యంలో సంస్థ నిర్వహిస్తున్న ట్రైన్‌ హోమ్‌లో ప్రముఖ ... వెంకటేశ్వర్లు ... శశికల ఆత్మశాంతి కోసం వర్ధంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చికెన్‌ బిర్యానీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్‌కుమార్‌ రాయపాటి మాట్లాడుతూ సంస్థ స్థాపించినప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంస్థలో ఉండే పిల్లల చదువుకు సహకరిస్తున్న విధానం చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఏగూరి ద్వారా జరిపించిన శశికల వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్‌ డేనియల్‌ బాల్జీ, శైలజ, ఎ.శ్రీహరి, పవన్‌, మురళి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ అధికారులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ ఎమిడి బషీర్‌కు మంగళవారం ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కమిషనర్‌ జి.శ్రావణ్‌ కుమార్‌ అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర భాగంగా కావలి పురపాలక సంఘమునందు ప్లాస్టిక్‌ రహిత అవగాహన కార్యక్రమంలో ప్లాస్టిక్‌ భూత వేషధారణతో ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ బషీర్‌ను జిల్లా కలెక్టర్‌ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేసిన సందర్భంగా అభినందించారు.

మహిళలకు రక్షణ కరువు..

ప్రజాశక్తి-మర్రిపాడు

దేశంలోనూ రాష్ట్రంలోనూ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదోక చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ఐద్వా నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శెట్టిసముద్రం ఆశ్రమంలో మంగళవారం మూలి ప్రమీల అధ్యక్షతన ఐద్వా 4వ మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ఐద్వా మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్‌బీ, శివకుమారి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిత్యం ఏదోకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హోం మంత్రి మహిళ అయినా మహిళలపై హింసలు జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాలేజీలకు వెళ్లే యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై మహిళలు, విద్యార్థినులపై అకృత్యాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో బెల్ట్‌ షాపులు విపరీతంగా ఉన్నా.. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మగవారు కూలి పనులకు వెళ్లి సంపాదించిన నగదును తాగుడికే ఖర్చు పెట్టడంతో కుటుంబంలో గొడవలు చెలరేగి భార్యా పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మహిళలు గ్రామాల్లో కమిటీలు వేసి బెల్ట్‌ షాపులపై సంఘటితంగా పోరాడితే గానీ హక్కులను సాధించుకోలేమన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మూలి ప్రమీల, కార్యదర్శి గౌరవరం శ్యామలమ్మ, కోశాధికారి సయ్యద్‌ ఖాసింబీ, బండారు భారతి, భూమన రాములమ్మ, బత్తల రత్నకుమారి, మస్తానమ్మ, నారాయణమ్మ, చెన్నమ్మ, ఎస్థాని బేగం, మున్ని, ఆఫీస్‌ బేరర్లుగా 12 మందిని కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శులు రహంతుల్లా, బత్తల రత్నయ్య, అంగన్‌వాడీ సెక్టార్‌ కార్యదర్శి బి లక్ష్మి, ఆశ వర్కర్లు కామాక్షమ్మ, భారతి, మిడ్డే మీల్స్‌ కార్యదర్శి రాములమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు మస్తాన్‌బీ

ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

శకునాలపల్లి పంచాయతీ గ్రామ సచివాలయంలో పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అయిన ఉద్యోగులకు శకునాలపల్లి, పులాయిపల్లి గ్రామపంచాయతీల సర్పంచ్‌లు కల్లూరు వెంకటేశ్వర్‌ రెడ్డి, కల్లూరి శ్యామల దేవి, క్రిష్ణారెడ్డి వారిని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఉద్యోగులు చేసిన సేవలను సన్మాన గ్రహీతలు విధి నిర్వహణలో పంచాయతీ ప్రజలకు అందించిన సేవలను ప్రసంగించి నూతనంగా వచ్చినవారు అదేవిధంగా పని చేయాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ అప్పాజీ పాల్గొని బదిలీలు సహజమని నూతనంగా బదిలీకి వెళ్లినప్పుడు ఆ సచివాలయం కూడా మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం డిడిఒ కరీముల్లా మాట్లాడుతూ ఇలాంటి సిబ్బంది ఇంకెప్పుడూ రారని వాళ్ళందరీ సేవలను మరువలేమని కొనియాడారు. ముఖ్యంగా సచివాలయం పరిధిలోని గ్రామస్తులు ఇలాంటి మంచి సిబ్బంది బదిలీపై వెళ్ళడం బాధకారమని సిబ్బందిని అభినందించారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానిస్తున్న దృశ్యం

వాహనదారులకు సూచనలు

ప్రజాశక్తి- సీతారాంపురం

స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో మంగళవారం జరిగే రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్‌ఐ శివరామకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీ, స్కూలుకు వెళ్లే విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి పంపడం సరైన మార్గం కాదని ప్రమాదాలకు గురికాకుండా ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు ఆయన హెచ్చరిం చారు. అలా నియమావులు పాటించని తల్లిదండ్రుల పై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. స్కూలు, కాలేజీల ఎదురుగా ఉన్న కిరాణా షాపుల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధం అని అలా నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'బాబు షుఁర్యిటీ - మోసం గ్యారెంటీ'

మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని విఆర్‌ ఫంక్షన్‌ ప్లాజాలో మంగళవారం బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం వైసిపి జెడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్‌ వైసిపి సీనియర్‌ నాయకులు సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసపూరితమైన హామీలను నమ్మి ప్రజలందరూ మోసపోయారని ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను బాబు సూరి రెడ్డి మోసం గ్యారెంటీ అనే అనేదానికి నిదర్శనంగా ఉందన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్మోహన్‌ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా తూజా తప్పకుండా నెరవేర్చి ప్రజల్లో మంచి పేరును సంపాదించారని ఆయన పణంలో ప్రతిఒక్కరూ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవనం సాగించారని కానీ అలాంటి ప్రజలు ఈ చంద్రబాబు నాయుడు మాటలు ఎలా నమ్మి మోసపోయారో అర్థం కావటం లేదన్నారు. దాని ఫలితం ప్రజలు ఇప్పుడు పూర్తిగా అర్థమైందని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్‌ ఆర్‌.శ్రీనివాసరెడ్డి, వైసిపి సీనియర్‌ నాయకులు ఎం.విజయ కుమార్‌ రెడ్డి, ఎం.ప్రసాద్‌ రెడ్డి, జి.రమేష్‌ రెడ్డి, ఎంపిటిసి పొలాల కొండారెడ్డి, రమేష్‌, ఆర్చిన కొండారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని వనంతోపు 2వ లైన్‌లో ఉన్న మాస్టర్‌ మైండ్‌ జూనియర్‌ కాలేజీలో వేదయపాలెం పోలీస్‌ స్టేషన్‌ సిఐ డ్రగ్స్‌ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్‌ నిర్మూలన కోసం విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఎస్‌పి కృష్ణకాంత్‌, డిఎస్‌పి సింధు ప్రియ ఆదేశాల మేరకు మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

శ్మశాన వాటిక ప్రారంభం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం గ్రామంలో కొండూరు రామిరెడ్డి లలితమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు కొండూరు దశరథ రామిరెడ్డి నిర్మించిన శ్మశాన వాటిక భవనాన్ని శ్రీ లలిత మహేశ్వర ఆశ్రమ పీఠాధిపతి రామాయణం మహేశ్వర స్వామి రిబ్బన్‌ కట్‌ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు కొండూరు దశరథరామిరెడ్డి, గోపాల్‌ రెడ్డి, మావులూరు శ్రీనివాసులు రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబ్బులు సంపాదించ డమే కాకుండా దాన్ని పదిమందికి పంచాలనే ఆశయం గొప్పదన్నారు. గంగపట్నం వాసులు ఎప్పటికీ దశరథరామిరెడ్డి కృషిని మరువరన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, పంబాల జనార్దన్‌ రెడ్డి, ఆవుల మహీధర్‌ రెడ్డి, సిగినం సుబ్రహ్మణ్యం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్‌ 15వ మహాసభ

పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : కావలి డిపో ఎ.పి.ఎస్‌. ఆర్‌.టి.సి. స్టాఫ్‌ అండ్‌ వర్కర్స్‌ ఫెడరేషన్‌ (ఎస్‌.డబ్ల్యు.ఎఫ్‌) 15వ మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్‌.టి.సి. ప్రాంగణంలో ఎస్‌.డబ్ల్యు.ఎఫ్‌. పతాకాన్ని డిపో అధ్యక్షులు డి.ఆర్‌.రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన అధ్యక్షతన రెడ్‌క్రాస్‌ భవనంలో మహాసభ ప్రారంభించారు. కార్యదర్శి సి.హెచ్‌. వెంకటేశ్వర్లు డిపో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, కార్యక్రమాలతో కూడిన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్‌ రాష్ట్ర నాయకులు, కట్టా సుబ్రహ్మణ్యం, రీజినల్‌ నాయకులు నాగేంద్రప్రసాద్‌ ముఖ్య అతిథులుగా, వి.మల్లికార్జున రావు విశిష్ట అతిథిగా పాల్గొని రాజకీయ రిపోర్ట్‌ను అందజేశారు. అనంతరం వి.వెంకయ్య గౌరవాధ్యక్షులుగా, వి.వి.రెడ్డి అధ్యక్షులుగా, సి.హెచ్‌.వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా, యు.మధు కోశాధికారిగా 15 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అందులో ఉపాధ్యక్షులుగా పి.సి. మాతయ్య, టి.రోశయ్య, ఎ.సి.వి. కుమార్‌, ఎన్‌.మాల్యాద్రి, సహాయ కార్యదర్శులుగా షేక్‌.కాలేషా, జె.మల్లికార్జున, పి.హజరత్‌, ఎస్‌.కె.ఎ. వలీ, ఎస్‌.కె.జి.అల్లా బాషా, కమిటీ సభ్యులుగా ఎన్‌.లక్ష్మి, సి.హెచ్‌.ప్రమీల ఎన్నికయ్యారు. గ్యారేజ్‌ కన్వీనింగ్‌ కమిటీ సభ్యులుగా ఎ.వెంకటేశ్వర్లు, ఎస్‌.కె. మీరా మొహిద్దీన్‌, ఎస్‌.కె.గౌస్‌ బాషాలు ఎన్నికయ్యారు. కార్యక్రమం లో డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సిఎం అచ్యుతానందన్‌కు నివాళులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్‌. అచ్యుతానందన్‌ (102) అనారోగ్యంతో ఈ నెల 21న మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంగళవారం శ్రామికభవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, నాయకులు నక్కా రాధయ్య, పట్టపు జయరామయ్య, కె.మస్తాన్‌షా, ఏడుకొండలు, భాస్కర్‌, మోహన్‌రావు, సలాం, వెంకయ్య, సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతానందన్‌ 17ఏళ్ల వయసులోనే ఉద్యమాలకు ఆకర్షితులై మరణించేంత వరకు ఉద్యమ జీవితానికే అంకితమయ్యారన్నారు. వి.ఎస్‌ అచ్యుతానందన్‌ నగర సిపిఐఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌ బ్యూరో సభ్యులుగా ఉండి, కేరళ రాష్ట్రంలో ఏడుసార్లు అసెంబ్లీకి ఎన్నికై సిఎంగా కూడా పని చేశారన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కేరళ మాజీ సిఎం వి.ఎస్‌. అచ్యుతానందన్‌ (102) అనారోగ్యంతో ఈ నెల 21న మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంగళవారం తోటపల్లిగూడూరు మండలం, నరుకూరులో ఆయన చిత్రపటానికి ఆటో యూనియన్‌ కార్యదర్శి ఆరణి గోపి, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా, పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శివ, వెంకట శేషయ్య, ఆకుల రఘు, సుబ్బయ్య, ఎం.శీను, ఎస్‌.కె. బాబు, మల్లికార్జున, తులసమ్మ, జయమ్మ, రమణమ్మ, నాశిన హరీష్‌, కుడుముల నారాయణ, సంజీవయ్య సంతాపం తెలియజేశారు.

ప్రజాశక్తి-కావలి : మున్సిపల్‌ కార్మికుల సమ్మె శిబిరం వద్ద కార్మికులు మంగళవారం కేరళ మాజీ సిఎం వి.ఎస్‌.అచ్యుతా నందన్‌ మృతికి సంతాపాన్ని తెలిపి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అచ్యుతానందన్‌ ఆశయాలను కొనసాగించాలన్నారు. సిపిఎం నాయకులు బి.కృష్ణయ్య, జి.మధుసూదనరావు, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్‌, ఎం.పోలయ్య ఎస్‌కె.షాన్‌వాజ్‌, యూనియన్‌ నాయకులు తురక సీనయ్య, ఎన్‌.క్రాంతి, కుమార్‌, జె బాబు, శివ కోటయ్య, మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లెపాటి అనిత, గుంజి నారాయణమ్మ, అప్పాటి జ్యోతి, శైలమ్మ, అలేఖ్య, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పసి"వాడు"తున్న బాల్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఆడుతూ చదువుకోవాల్సిన వయస్సులో ఓ బాలుడు నగర పంచాయతీ మొక్కలకు నీళ్ల పోస్తూ వాటిని ఎండనివ్వకుండా కాపాడుతున్న వైనం ఇది. వివరాల్లోకి వెళితే.. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ముంబై జాతీయ రహదారి రోడ్డు మధ్యలో డివైడర్‌పై ఉన్న మొక్కలకు నీళ్ల పోసి వాటిని కాపాడేందుకు బాధ్యత వహించవలసి ఉంది. నగర పంచాయతీ పరిధిలో భారీ ఎత్తున లేఅవుట్‌ వేసి ఉన్న ఓ రియల్‌ ఎస్టేట్‌ కంపెనీ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రోడ్డు డివైడర్‌ పై ఉన్న మొక్కలకు నీరు పోసే బాధ్యత తీసుకుంది. ఈ క్రమంలో మంగళవారం నీటి ట్రాక్టర్‌ ట్యాంకర్‌ లోని నీటిని మొక్కలకు పోస్తూ ఆ బాలుడు కనిపించాడు. గత కొద్ది రోజులుగా ఈ బాలుడే సదరు పనిని చేస్తున్నాడంటూ స్థానికులు తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించాలని బాలలందరిని బడికి వెళ్లేలా ప్రోత్సహించాలని మైకుల ముందు ఊదరగొట్టే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయమై మౌనం వహిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ మాతృ సమానురాలైన శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మంత్రిని కలిసిన చైర్‌పర్సన్‌

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్‌ ప్రాసెసింగ్‌ మంత్రి టీజీ భరత్‌ను బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్‌ పర్సన్‌ మోర్ల సుప్రజా మురళి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు పర్యటనకు వచ్చిన మంత్రి నెల్లూరులోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో ఉన్న సందర్భంగా మంత్రిని చైర్‌ పర్సన్‌ మోర్ల సుప్రజా దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. వీరివెంట టిడిపి నాయకులు కమలాకర్‌ రెడ్డి ఉన్నారు.

మా జీవితాలు నాశనం చేశారు..

- కుబేర బాధితులు ఆవేదన - ఎఎస్‌పికి ఫిర్యాదు - బ్యాంక్‌ అధికారుల నిలదీత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు యాక్సెస్‌ బ్యాంక్‌లో రుణాల పేరుతో కొందరు వ్యక్తులు మా జీవితాలు నాశనం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్‌పి కార్యాయలంలో అదనపు ఎస్‌పి సౌజన్యను కలిసి తమ గోడు వెల్లబుచ్చారు. తమకు ఏమీ తెలియదని, తమను సాఫ్ట్‌వేర్‌ ఉద్యోగులుగా సృష్టించి కోట్లు దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. సాయంత్రం బాదితుల ఆర్‌టిసి వద్ద ఉన్న యాక్సిస్‌ బ్యాంక్‌ వద్దకు వెళ్లారు. తమపేరు మీద ఎలా రుణాలు ఇస్తారని ప్రశ్నించారు. బ్యాంక్‌ అధికారులతో వాదనకు దిగారు. నిరసన వ్యక్తం చేశారు. విషయం బయటకు రావడంతో నెల్లూరు నగరంతోపాటు, జిల్లా నలుమూలల నుండి బాధితులు ఒకోక్కరుగా వస్తున్నారు. పోలీసు అధికారులు ఈ కేసు విషయంలో స్పీడ్‌ పెంచారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని, విచారణ జరిపి న్యాయం చేస్తామని కృష్ణాపట్నం సిఐ రవినాయక్‌ బాధితులకు తెలిపారు. న్యాయం చేస్తామని ఎఎస్‌పి సౌజన్య భరోసా ఇచ్చారు.

తాత్కాలికంగా సమ్మె విరమణ

మాట్లాడుతున్న పెంచలయ్య

ప్రజాశక్తి-కావలి : సిఐటియు అనుబంధ మున్సిపల్‌ పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్‌ కార్మికులు చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, కొన్ని డిమాండ్లుకు పరిష్కారం చూపడంతో గత 6రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్‌, గౌరవాధ్యక్షులు పి.పెంచలయ్య మంగళవారం సాయంత్రం ప్రకటించారు. మరికొన్ని కార్మికుల డిమాండ్లను ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని, సంబంధిత రాష్ట్ర మంత్రులు హామీనివ్వగా, అందుకు తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పరిష్కరించకుంటే మరలా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

కావలిలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో ముందడుగు డోర్‌ టు డోర్‌ కార్యక్రమం సోమవారంతో 4వ క్లస్టరీలో ఎంఎల్‌ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా క్లస్టర్‌ ఇన్‌ఛార్జ్‌ కండ్లగుంట మధుబాబు నాయుడు, క్లస్టర్‌ కోఇన్‌ఛార్జి హజరత్‌, వార్డు ఇన్‌ఛార్జులు, బూత ఇన్‌ఛార్జులు పార్టీ నాయకులు మంగళవారం భారీ కేకులు కట్‌ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి సీనియర్‌ నాయకులు 4వ క్లస్టర్‌ ఇన్‌ఛార్జ్‌ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి 19వ వార్డు ఇన్‌ఛార్జ్‌ ఏగూరి చంద్రశేఖర్‌, క్లస్టర్‌ కోఇన్‌ఛార్జ్‌ షేక్‌.హజరత్‌, గంగినేని వెంకటేశ్వర్లు, శానం హరి, కుందుర్తి కిరణ్‌, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-కోవూరు : చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్టు ఆశాఖ జిల్లా అసిస్టెంట్‌ డైరెక్టర్‌ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పట్టణంలోని గుమ్మళ్లదిబ్బ రామాలయంలో కోవూరు క్లస్టర్‌ పరిధిలోని పాటూరు, ఐనమడుగు, గుమ్మళ్లదిబ్బ గ్రామాల్లోని చేనత కార్మికులు అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌ రెడ్డి, ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి దంపతుల కృషి వల్ల మొదటి విడతలో 86 మంది చేనతలకు ఆధునిక యంత్ర సామగ్రి మంజూరయ్యాయని వాటిని త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

CHANGE OF SURNAME

I, GRANDHI VENKATA VEDAVALLI (Before Marriage) Wife of ACHYUTHA NARENDRA KUMAR, Resident of D.No. 5-8-14, Puchalapallivari Street, Opp.Ramalayam, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my Surname as.

ACHYUTHA VENKATA VEDAVALLI
(After Marriage)
Henceforth, I will be known as
ACHYUTHA VENKATA VEDAVALLI

డాక్యుమెంటు పోయినది

ముద్దాబత్తిన మల్లిఖార్జున, తండ్రి **మాల్యాద్రి,** పడారుపల్లి మెయిన్‌ రోడ్డు, గంగమ్మ గుడి ఆర్చి, నెల్లూరు నా నాన్న గారు **ముద్దాబత్తిన మాల్యాద్రి,** తండ్రి **రామయ్య** పేరు మీద ఉన్న **ఒరిజినల్‌ రిజిష్టర్‌ డాక్యుమెంటు నెం.8599/2020** నేను తేది: **11-07-2025** న నెల్లూరు ఆర్‌టిసి బస్టాండు నుండి విఆర్‌సి సెంటర్‌కు జెరాక్స్‌ కొరకు ఆటోలో తీసుకుని పోవుచుండగా మార్గమధ్యలో జారి పడిపోయినది. ఈ **ఒరిజినల్‌ రిజిష్టర్‌ డాక్యుమెంటు నెం.8599/2020** దొరికిన యెడల ఈ క్రింది సెల్‌ నెంబరుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.
సెల్‌: **99126 79494**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో
O.S.NO 523/2024

పసుపులేటి వెంకటేశ్వర్లు ...వాది
వర్సస్‌
ముత్యాల వెంకట నారాయణ ...ప్రతివాది

To.
ప్రతివాది చిరునామా:
ముత్యాల వెంకట నారాయణ, తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 34 సంవత్సరాలు, వ్యాపారం, నివాసం రామాలయం దగ్గర, సీతారామాపురం గ్రామం, సీతారామాపురం మండలం, నెల్లూరు జిల్లా.

వాది మీపైన బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నందున ఆ దావాలో మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు తేది: 07-08-2025 కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా లాయరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 07-08-2025

ఇట్లు
శ్రీ ముమ్మడి ప్రభాకర్‌ రెడ్డి, న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్‌ నెం. **9948822599**

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 65 / 2023
Chatla Audi Seshu - Claimant
Versus
1. Sk.Khadar Masthan
and 3 others - Respondents

Notice

To,
R4. Manisha Golla,
W/o Late **Golla Ramesh,** R/o. D.No.26-14-9891, Ground Floor, Sanjeev Homes Apartments, Ramakrishna Nagar, Nellore. (impleaded the 4th respondent as per orders In I.A. No.479/2025 in M.V.O.P. No. 65/2023 Dated 04-07-2025).

పై నెంబరున క్లయిమెంట్‌ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్‌ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంట్‌ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే05-08-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్‌, బి.కాం., బి.ఎల్‌.,
క్లయిమెంట్‌ తరపు అడ్వకేట్‌, నెల్లూరు.

In The Court of The I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 44 / 2025
Cheekurthi Venkaiah - Petitoner
Vs
1. Manager ICICI Bank Credit Card,
Mumbai-400051.
2. Manager ICICI Bank
Bangalore, Karnataka-560066.
3. Manager ICICI Bank
Bangalore, Karnataka-560066.
4. Manager Axis Bank
Srinivasa Agraharam, SPSR Nellore.
5. Manager Axis Bank,
Srinivasa Agraharam, SPSR Nellore.
6. Manager State Bank of India,
SBI Credit Cards,
Bangalore, Karnataka-560066. - Respondents

జనరల్‌ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Cheekurthi Venkaiah** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్‌ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 44/2025** ను పిటిషన్‌ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 10-9-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
డి.సాయి శ్రీనివాసులు, M.B.A., L.L.B.,
పిటిషనర్‌ తరపు అడ్వకేట్‌, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 904 / 2023
Duvvuru Siva Kumar Reddy - Plaintiff
Vs
Pattapu Chennaiah - Defendant

Notice to Defendant

Pattapu Chennaiah,
S/o **Chennaiah,**
R/o Pynapuram Village,
Muthukuru Mandal,
SPSR Nellore District-524344.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్‌.అంకయ్య, M. A., B. L.,
వాది తరపు అడ్వకేట్‌, నెల్లూరు.

In The Court of The I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 46 / 2025
Birudolu Vijaya Bhaskar - Petitoner
Vs
1. Manager ICICI Bank
Savitree Nagar, Vedayapalem, SPSR Nellore-4.
2. Manager ICICI Bank Credit Card,
Vadodara-390007, Gujarat.
3. Manager ICICI Bank Credit Card,
Vadodara-390007, Gujarat.
4. Manager HDFC Bank
Thiruvanmiyur, Chennai-600041.
5. Manager HDFC Bank,
Magunta Layout, Nellore-524002.
6. RBL Bank Limited,
Kolhapur-416001, India.
7. Bajaj Finance Ltd.,
Ahmednagar Road, Viman Nagar, Pune-411014.
- Respondents

జనరల్‌ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Birudolu Vijaya Bhaskar** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్‌ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 46/2025** ను పిటిషన్‌ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 14-11-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
డి.సాయి శ్రీనివాసులు, M.B.A., L.L.B.,
పిటిషనర్‌ తరపు అడ్వకేట్‌, నెల్లూరు.